మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్ర్కాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 14 గురువారం సంపుటి : 27 సంచిక : 274

# బాలినేని పుట్టినరోజు సందర్భంగా నారాయణ సేవ

## - కాశీ క్షేత్రంలో నారాయణ సేవ ఎంతో పుణ్యం



అగ్ని న్యూస్, ఒంగోలు: కాశీ క్షేత్రంలో నారాయణ సేవ ఎంతో పుణ్యమని ప్రముఖ వేద పండితులు మఠంపల్లి దక్షిణామూర్తి తెలిపారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ప్రఖ్యాత శైవ క్షేత్రం, భూ కైలాసం అయిన వారణాసి క్షేత్రంలో నారాయణ సేవ నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు మఠంపల్లి దక్షిణా మూర్తి ఆధ్వర్యంలో కాశీ క్షేత్రంలోని శ్రీ రామ తారకా ఆంధ్రాశ్రమం లో జరిగింది. 2లో

# రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది

- ప్రభుత్వం రైతులపై వివక్షను విడనాడాలి
- యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించిన టిడిపి కేంద్ర బృందం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం:రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందనీ టిడిపి కేంద్ర బృందం ప్రతినిధి మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప, టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లు తెలిపారు.మండలంలోని గొల్లపల్లి, విశ్వనాధపురం, కేసినేనిపల్లి గ్రామాల్లో టిడిపి కేంద్ర బృందం పర్యటించారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంగా నష్టపోయిన వరి, మిర్చి పంటల రైతులను వారు కలిసి 2లో

# పేరు ప్రధానిది ప్రచారం ముఖ్య మంత్రిది

## - రేషన్ వాహనాలకు ప్రధాని మోడీ స్టిక్కర్లు



అగ్ని న్యూస్,మార్కాపురం: కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ వాహనాలకు ప్రధాని నరేంద్ర మోడీ స్టిక్కర్లను, దుకాణాల వద్ద బోర్డులను ఉంచాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోక పోవడంతో తామే స్టిక్కర్లను అంటిస్తున్నామని మార్కాపురం నియోజకవర్గ బిజెపిఇన్చార్జి పి.వి.కృష్ణారావు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం బొమ్మలు వేసుకుని ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, 2లో

# బొలెరో - బైక్ ఢీకొని ఇద్దరు మృతి

## - ఒకరి పరిస్థితి విషమం



2లో

## బాలినేని పుట్టినరోజు సందర్భంగా నారాయణ సేవ

ఈ సందర్భంగా మఠంపల్లి దక్షిణామూర్తి మాట్లాడుతూ కాశీ క్షేత్రంలో నారాయణ సేవ (అన్న దానం )చేయడం ఎంతో పుణ్య మన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రపంచ నలుమూలల నుంచి ఎంతో మంది భక్తులు,యతులు వ్యయ, ప్రయాసలు పడి కాశీ విశ్వనాదుని దర్శనానికి వస్తుంటారని అన్నారు. అటువంటి వారికి భూ కైలాసమైన వారణాసిలో పూర్వం చక్రవర్తులు, రాజులు, బిక్షార్థులకు నిత్యం నారాయణ సేవ చేసేవారని చరిత్ర చెప్తోందని అన్నారు.అటువంటి సేవా కార్యక్రమాన్ని బాలినేని లాంటి వారు నేడు చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి ఎల్లప్పుడు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తుంటే భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు.భవిష్యత్ లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సూచిస్తూ సేవలో పాల్గొన్న యతులు, బిక్షార్థులు ఎమ్మెల్యే బాలినేని కుటుంబసభ్యులకు మంగళాశాసనాలు అందించారు.

## పేరు ప్రధానిది ప్రచారం ముఖ్య మంత్రిది

### - రేషన్ వాహనాలకు ప్రధాని మోడీ స్టిక్కర్లు

విశ్వకర్మ యోజన,ఆయుష్మాన్ భారత్ లను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పైడిమర్రి శ్రీనివాస రావు,ఏ.సుబ్బారావు, ఎస్. శివప్రసాద్ రెడ్డి, కె.సుబ్బారెడ్డి, ఎస్. వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో

### వైసిపి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది

వారికి తుఫాన్ వల్ల కలిగిన పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నారు అంటూ మండిపడ్డారు.తుఫాను ప్రభావంతో నష్టపోయిన వారి రైతులకు ఎకరాకు 30వేలు మిర్చి రైతులకు ఎకరాకు 50వేలు ఇచ్చిరైతులను ఆదుకోవాలని టిడిపి కేంద్ర బృందం డిమాండ్ చేసింది.పంట నష్టంతో ఆత్మహత్య చేసుకున్న విశ్వనాథపురం గ్రామానికి చెందిన రైతు కటికి రమణయ్య కుటుంబ సభ్యలను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం రైతు కుటుంబ సభ్యులకి 20 లక్షలు అలాగే ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# బొలెరో - బైక్ ఢీకొని ఇద్దరు మృతి

అగ్ని న్యూస్, పెద్దారవీడు: కురిచేడు మండలం నాయుడు పల్లి పంచాయతీ సంగం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు తన కుమారుడితో మార్కాపురం పని నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో దేవరాజు గట్టు గొబ్బూరు హైవేపై బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో మృతి చెందారు.తండ్రి, కుమారుడు, సంఘటన స్థలంలోనే మృతి చెందగా, తల్లి తీవ్ర గాయాల పాలై పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు పోలీసు వారికి సమాచారం తెలిపినప్పటికీ నిర్లక్ష్య ధోరణితో సుమారు గంట పాటు సంఘటన స్థలానికి పోలీసులు ఎవరు చేరుకోకపోవడంతో వాహనదారులు తీవ్రంగా ఆవేదన వ్యక్త చేశారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు 108కు ఫోన్ చేయడంతో సంఘటన స్థలానికి 108 వాహనం చేరుకుంది. ఈ సందర్భంగా అప్పుడే చేరుకున్న ఎస్ఐ రాజకుమార్ వెంటనే స్పందించి 108 వాహనం లో మృతదేహాలను మార్కాపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

### - ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట





అగ్ని న్యూస్,మార్కాపురం: సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఐ సి డి ఎస్ కు బడ్జెట్ పెంచాలని, పిల్లలు గర్భిణీ బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని, సిబ్బందికి కనీస వేతనం రూ 26,000 లు ఇవ్వాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటియుసి, సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కార్యక్రమం బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒకవైపు చాలీ చాలని వేతనాలతో మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో కొనుగోలు చేయలేక అంగన్వాడీ వర్కర్స్ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వేతనాలు పెంచాలని ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయ సమ్మతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. మరోవైపు సుప్రీంకోర్టు ఉద్యోగులకు కనీస వేతనంరూ 26,000 లు ఉండాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం ఆదేశాలను పెడ చెవిన పెట్టిందని విమర్శించారుఅంగన్వాడీ సిబ్బందికి పిఎఫ్, గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీ మినీ సెంటర్స్ ను ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. అనేక యాప్ లు కాకుండా ఐదు యాప్ లు కలిపి ఒక యాప్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు ఎంతో శ్రమిస్తున్న ఐసిడిఎస్ శాఖకు నిధులు కేటాయింపు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎన్నికల ముందు తాను అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రము కన్నా ఎక్కువగా అంగన్వాడీ సిబ్బందికి వేతనాలు ఇస్తానని జగన్ చెప్పారని అయితే ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అక్కడ అక్కడి కన్న మన రాష్ట్రంలో రూ 1,000 లు తక్కువగానే ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన వస్తువులను అందించాలని అలాగే ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం(ఎఫ్ ఆర్ ఎస్) ను వెంటనే తొలగించాలని, అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వమే నేరుగా గ్యాస్ సిలిండర్లను అందజేయాలని డిమాండ్ చేశారు. 2015 సంవత్సరం నుండి అంగన్వాడీ సిబ్బందికి టి ఎ బిల్లులు ఇవ్వలేదని, దీంతో వీరంతా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ఇప్పటికైనా వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి సెక్రెటరీ ఎస్.కె కాసిం, సిఐటియు పట్టణ కార్యదర్శి రుబెన్, జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు టి రేణుక దేవి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సిఐటియు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లలిత కుమారి, కె ప్రభావతి, ఎం రమాదేవిలు పాల్గొన్నారు.

## గెలుపు లక్ష్యంగా పనిచేద్దాం - కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బుధవారం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కొనకనమిట్ల మండలంలోని చింతగుంట పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో కందుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహం గురించి నాయకులు కార్యకర్తలతో చర్చించి వారికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, చింతగుంట పంచాయతీ తెలుగుదేశం నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనధికార విద్యుత్ వినియోగం చేస్తే కఠిన చర్యలు

- మండలం లో విద్యుత్ శాఖ అధికారులు దాడులు

- భారీగా అపరాధరుసుం విధింపు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: అనధికార విద్యుత్ వినియోగం చేస్తే కఠిన చర్యలతో పాటు భారీగా అపరాధ రుసుం విధించడం జరుగుతుందని మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. నాగేశ్వరరావు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండల వ్యాప్తంగా అనధికార విద్యుత్ వినియోగం చేస్తున్నవారి పై మున్ముందు విద్యుత్ సిబ్బంది గ్రూప్ లుగా దాడులు నిర్వహిస్తారని, కేసులు నమోదు చేసి భారీగా అపరాధ రుసుం విధిస్తామని పి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.నాగేశ్వరరావు పరిరక్షణలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సీయ నాయక్, బాల అంకయ్య, శేషగిరిరావు,డిపి . ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట శ్రీనివాసరావు, డిపి . డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాసులు , ఏఈలు కెవి రమేష్, బి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది 35 బృందాలుగాఏర్పడి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి మొత్తం 1500 సర్వీసులను తనిఖీ చేసి అదనపు లోడువిద్యుత్ వినియోగం కింద 62 కేసులు నమోదుచేసి వారికి రూ.3,41,000 ల అపరాధరుసుం ను విధించారు. విద్యుత్ చౌర్యం కింద మీటర్లు లేని వారు, హౌస్ కింద అప్లై చేసుకుని షాపులు నడుపు వారు, వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ అన్ని మండలాల విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పునరావాస కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

### - ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ను కలిసిన గుండంచర్ల నిర్వాసితులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: పునరావాస కాలనీలో సమస్యలను పరిష్కరించాలని, వెలిగొండ ప్రాజెక్టులో ముంపు గ్రామమైన గుండంచర్ల నిర్వాసితులు విజయవాడలోని ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కార్యాలయంలో బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. పెద్దారవీడు మండలం లోని దేవరాజుగట్టు వద్ద 51.62 ఎకరాల స్థలాన్ని పునరావాస కాలనీకి కేటాయించారని, 712 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉండగా, 530 మందికి మాత్రమే సరిపడా భూమిని సేకరించారని, మరో 13 ఎకరాలు భూసేకరణ చేసి ఒకేసారి గ్రామస్తులందరికి పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. స్మశాన వాటిక కోసం స్థలం సేకరించాలని, పునరావాస కాలనీలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్ తో ఈ విషయంపై మాట్లాడతానని వారికి వివరించారు. కార్యక్రమంలో ఇండ్ల రామకృష్ణారెడ్డి, గోరంట్ల అశోక్ చంద్ర రెడ్డి, ఇండ్ల తిరుపతిరెడ్డి, పాముల వీరయ్య, గోపీదేసి ఎర్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# టీడీపీలో చేరిన 30 కుటుంబాలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పుల్లలచెరువు మండలం గారపెంట గ్రామంలో టిడి
పి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో వైసీపీకి చెందిన 30 కు
టుంబాల చెంచు గిరిజనులు బుధవారం టిడిపిలో చేరారు. ఈ సంధర్భంగా ఎరిక్షన్
బాబు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భ
ంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలోనే గిరిజనులు అభివృద్ధి చెందారని
చెప్పారు. తిరిగి టిడిపి అధికారంలోకి రాగానే గిరిజనాభివృద్ధికి అత్యధిక నిధులు కేటా
యిస్తారని తెలిపారు. సంక్షేమం,అభివృద్ధిపై ఎంతో దూరదృష్టి ఉన్న చంద్రబాబు రాష్ట్రా
భివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. రానున్న కాలంలో ప్రజల సంక్షేమం కోసం టీడీపీ
తొలి మేనిఫెస్టోలో మహాశక్తి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, అన్నదాత పథకాలతో పా
టు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా ఏడా
దికి మూడు ఉ చిత గ్యాస్ సిలెండర్లు అందిస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. వైసీపీ
ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలు, అరాచకాలను ప్రజలకు వివరించారు.
టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 14 ఏళ్ల పాలనలో జరిగిన ప్రగతిని జనం
గుర్తుకు చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో బాలికలపై అత్యాచారాలు, హత్యలు జ
రిగినా పట్టించుకునే దిక్కులేదని వాపోయారు. మండల ప్రజలకు తాగునీటి సమస్య పరి
ష్కరించేందుకు తాగునీటి పథకం అమల్లోకి తీసుకొస్తే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్ర
భుత్వం పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సా
ధ్యమని తెలిపారు. లోకేష్ చేస్తున్న పాదయాత్ర, చంద్రబాబు నిర్వహిస్తున్న సభలకు స్వ
చ్ఛందంగా వస్తున్న జనాలను చూసి వైసీపీ నాయకుల్లో వణుకుపుడుతోందన్నారు. అం
దుకే అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీడీ
పీని గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల
కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, నాయకులు శనగా నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య తది
తరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ ఓటర్ల నమోదు పై దృష్టి పెడతాం

**- అక్రమ నమోదు పై కఠిన చర్యలు**

**- సబ్ కలెక్టర్ సేదు మాధవన్**



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రత్యేక సమ్మరీ రివిజన్ ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించటం జరిగిందని,
ముసాయిదా ఓటరు జాబితాలో గల తప్పులను సవరించుట కొరకు ఫారం-6,7, 8 దరఖాస్తు లను స్వీకరించే పని
జరిగింది అని సబ్ కలెక్టర్ సేదు మాధవన్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సందర్భంగా
ఇటీవలి కాలంలో కొందరు ఓటర్లు తెలంగాణ రాష్ట్రం నందు అసెంబ్లీ ఎన్నికలు పూర్తి ఐన సందర్భంగా వారు వారి
ఓటును తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మార్చుకొనుటకు ఫారం-8 దరఖాస్తు చేస్తున్నారని కొన్ని
రాజకీయ పార్టీ ప్రతినిధులు నియోజకవర్గ స్థాయి సమావేశములో ఓటరు నమోదు అధికారికి ఫిర్యాదు చేశారు అని
అన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అక్రమ ఓటర్ల నమోదు పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపా
రు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ తరువాత కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న ఫారం-6
లను, ఓటు ఒక చోట నుండి మరొక ప్రదేశం నకు మార్చుకొనుటకు పెట్టుకోనే ఫారం-8 షిఫ్టింగ్ ఆఫ్ రెసిడెన్స్
దరఖాస్తు లను ఎటువంటి తప్పులు లేకుండా మరొకసారి కుణ్ణంగా పరిశిలించి ఆమోదిస్తున్నట్లు సబ్ కలెక్టర్ సేదు
మాధవన్ తెలిపారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL